GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in

టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

ముఖ్య సమాచారం

తెలంగాణ ప్రభుత్వం విదేశాల్లో చదువుకునే బిసి, ఓసి విద్యార్థులకు తిరిగి చెల్లింపు లేని రూ.20 లక్షల పథకం వివరాలు /ప్రాసెసింగ్(నో ఫైరవి లు)కోసం టీ మీడియా ఆన్లైన్ సర్వీస్ 8500515365 కి కాల్ చేయండి.
నోట్ :అమెరికా, కెనడా, జర్మనీ, ఫ్రాన్స్, యూకే, సింగపూర్, జపాన్, సౌత్ కొరియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాల్లో చదువుకునే వారికి ప్రభుత్వం స్కాలర్‌షిప్‌ను అందిస్తుంది.

సంపుటి : 6 | సంచిక : 199 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | సోమవారం : మార్చి 04-2024 | పేజీలు : 3

విద్వేష ప్రసంగాలు, వివాదాస్పద వ్యాఖ్యలు

- అధికార పక్షాన్ని ఇబ్బంది పెట్టేలా నేతల ప్రసంగాలు
- అందుకే సీట్లు కట్
- హ్యాట్రిక్ సాధించాలని చూస్తున్న బి జె పి

టీ మీడియా, మార్చి 3,ఢిల్లీ : సార్వత్రిక ఎన్నికల్లో వరుసగా మూడో పర్యాయం గెలిచి హ్యాట్రిక్ సాధించాలని చూస్తున్న భారతీయ జనతా పార్టీ . విపక్ష కూటమికి ఏమాత్రం అవకాశం ఇవ్వకూడదని భావిస్తోంది. కేంద్ర ఎన్నికల సంఘం లోక్‌సభ ఎన్నికల తేదీలను ప్రకటించక ముందే ఏకంగా 195 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. ఈసారి జాబితాలో 25-30 శాతం సిట్టింగ్ ఎంపీలను దూరం పెడుతున్నట్టు పార్టీ నాయకత్వం ముందు నుంచే సంకేతాలిచ్చింది. అందుకు తగ్గట్టుగానే తొలి జాబితాలోని 195 స్థానాల్లో 33 స్థానాల్లో సిట్టింగ్ ఎంపీలకు చోటు కల్పించలేదు. మూడు పర్యాయాలు ఎంపీలుగా ఉన్నవారు, వయస్సు పైబడినవారితో పాటు వివాదాస్పద విద్వేషపూరిత ప్రసంగాలు చేసినవారిని పార్టీ దూరం పెట్టి, మిగతా నేతలకు బలమైన సందేశాన్ని పంపింది. హిందుత్వం పేరుతో అతిగా రెచ్చిపోయి విద్వేషాన్ని ప్రదర్శిస్తే సహించేది లేదని తేల్చి చెప్పింది. ఇలా టికెట్ కోల్పోయినవారిలో సాధ్వి ప్రజ్ఞాసింగ్ ఠాకూర్‌తో పాటు దేశ రాజధాని ఢిల్లీలోని సిట్టింగ్ ఎంపీలు పర్వేష్ సాహిబ్ సింగ్ వర్మ, రమేశ్ బిధూరి ఉన్నారు. ఈ ముగ్గురు ఎంపీలు పార్లమెంటు లోపల, వెలుపల వారి వివాదాస్పద వ్యాఖ్యలతో నిత్యం వార్తల్లో నిలిచారు. బీజేపీ ఓటమే ఏకైక లక్ష్యంగా ప్రతిపక్షాలన్నీ జట్టుకట్టి పోరాడుతున్న వేళ, విమర్శలకు తావులేకుండా అభ్యర్థుల జాబితా తయారుచేయాలని కమలనాథులు భావించారు. అందుకు తగ్గట్టే కొన్ని కఠిన నిర్ణయాలు సైతం తీసుకున్నారు.

ప్రజ్ఞాసింగ్ ఠాకూర్ : మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి ఎంపీగా ఉన్న ప్రజ్ఞాసింగ్ ఠాకూర్ స్థానంలో బీజేపీ అలోక్ శర్మను అభ్యర్థిగా ప్రకటించింది. 2008 మాలేగావ్ బాంబు పేలుళ్ల కేసులో నిందితురాలిగా ఉన్న ఫైర్‌బ్రాండ్ నేత గత ఎన్నికల్లో బీజేపీ తరఫున నామినేషన్ వేయడం పెద్ద దుమారాన్ని రేపింది. ఎంపీగా ఉన్న ఐదేళ్లలో ఆమె నిత్యం వివాదాల్లోనే ఉన్నారు. అనారోగ్య కారణాలతో మాలేగావ్ పేలుళ్ల కేసులో బెయిల్‌పై విడుదలైన ప్రజ్ఞా ఠాకూర్ కబడ్డీ ఆడుతూ, గర్బా నృత్యాల్లో హాజరవుతూ కనిపించారు. వీటి సంగతెలా ఉన్నా మహాత్మా గాంధీని కాల్చి చంపిన నాథూరామ్ గాడ్సేను "దేశభక్తుడు" అని పేర్కొంటూ ఆమె చేసిన వ్యాఖ్యలు అత్యంత వివాదాస్పదమయ్యాయి. భారతీయ జనతా పార్టీ ప్రతిష్టకే భంగం కలిగించేలా చేశాయి. ఈ వ్యాఖ్యపై ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా స్పందించాల్సి వచ్చింది. గాంధీజీ లేదా నాథూరామ్ గాడ్సే గురించి చేసిన వ్యాఖ్యలు సమాజంపై తీవ్ర దుష్ప్రభావం చూపుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఆమె క్షమాపణ కోరినప్పటికీ, తాను మాత్రం ఆమెను పూర్తిగా క్షమించలేనని ప్రధాని చెప్పారు. ప్రధాని క్షమించలేదు అనేందుకు ఇప్పుడు ఆమెకు టికెట్ నిరాకరించడమే కారణం. మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ పార్టీలో దిగ్గజ నేత దిగ్విజయ్ సింగ్‌ను ఓడించిన ఘనత కల్గిన ప్రజ్ఞాసింగ్ చివరకు రెండోసారి టికెట్ అందుకోలేకపోయారు. 2008 ఉగ్రదాడుల సమయంలో మరణించిన ముంబై ఏటీఎస్ మాజీ చీఫ్ హేమంత్ కర్కరేపై ఆమె చేసిన వ్యాఖ్యలు దుమారాన్ని రేపాయి. తన "శాపం" కారణంగానే కర్కరే ఉగ్రవాదుల చేతిలో ప్రాణాలు కోల్పోయారని ఆమె వ్యాఖ్యానించింది. ఈ వివాదాస్పద వ్యాఖ్యలు మాత్రమే కాదు నియోజకవర్గంలో ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో కూడా లేరన్న విమర్శలు ఆమెపై ఉన్నాయి.

పర్వేష్ సాహిబ్ సింగ్ వర్మ : రెండు పర్యాయాలు ఎంపీగా గెలుపొందిన పర్వేష్ సాహిబ్ సింగ్ వర్మకు మాజీ ముఖ్యమంత్రి సాహిబ్ సింగ్ వర్మ కుమారుడిగా స్థానికంగా కార్యకర్తల్లో, పార్టీ శ్రేణుల్లో విశేష ఆదరణ, మద్దతు ఉంది. అయినా సరే ఈసారి జాబితాలో చోటు సాధించలేక పోవడానికి కారణం ఆయన వివాదాస్పద రెచ్చగొట్టే వ్యాఖ్యలే. పర్వేష్ వర్మ పేరు జాబితాలో కనిపించకపోవడం ఢిల్లీ బీజేపీ విభాగంలో చాలామందికి ఆశ్చర్యాన్ని కల్గించింది. కానీ 46 ఏళ్ల పర్వేష్ వర్మ 2020 ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో షాహీన్‌బాగ్ నిరసనలపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో బీజేపీ అధికారంలోకి వస్తే ఈ ఆందోళనకారులను ఒక్క గంటలో తొలగిస్తానని చెప్పారు. 2022లో వర్మ మళ్లీ హెడ్‌లైన్స్‌లో నిలిచారు. ఈసారి ముస్లింలను ఉద్దేశించి మాట్లాడుతూ వారిని బహిష్కరించాలంటూ పిలుపునిచ్చారు. "మీరు వారిని ఎక్కడ చూసినా, వారిని సరిదిద్దాలనుకుంటే, వారిని పూర్తిగా బహిష్కరించడం మాత్రమే ఏకైక పరిష్కారం. మీరు అంగీకరిస్తే మీ చేయి పైకెత్తండి" అంటూ బహిరంగ సభలో వ్యాఖ్యానించి కలకలం సృష్టించారు. ఇప్పుడు 2024 ఎన్నికల ముందు బీజేపీ ముందు చాలా సవాళ్లు ఉన్నాయి. ప్రధాని మోదీ 'వికసిత్ భారత్ ఏ2047' అంటూ ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. ఈ పరిస్థితుల్లో ప్రతిపక్షాలకు మేత అందించేలా, అధికార పక్షాన్ని ఇబ్బంది పెట్టేలా తమ నేతల వ్యాఖ్యలు, ప్రకటనలు ఉండకూడదని కోరుకుంటోంది. అందుకే బలమైన నేతను సైతం పక్కనపెట్టింది.

వన్య ప్రాణుల సంరక్షణకు అందరు సహకరించాలి

- మంత్రి కొండా సురేఖ

టీ మీడియా, మార్చి 3, హైదరాబాద్ : ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న పర్యావరణ మార్పులను దృష్టిలో పెట్టుకుని, వన్యప్రాణుల మనుగడ, రక్షణ చర్యలపై అవగాహన కల్పిస్తూ ప్రతి యేటా మార్చి 3 న ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం జరుపుకుంటున్నామని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. ఆదివారం ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సాంకేతిక అభివృద్ధి, కొత్త ఆవిష్కరణలను వన్యప్రాణుల రక్షణ కోసం వాడాలనే సంకల్పంతో ఈ యేడు ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవాన్ని (వరల్డ్ వైల్డ్ లైఫ్ డే) జరుపుకుంటున్నామని చెప్పారు.జీవ వైవిధ్యం, అన్ని ప్రాణుల మనుగడే సమతుల్యమైన ప్రకృతికి జీవనాధారం. అభివృద్ధి పేరిట అడవులు, ఇతర జంతుజాలం పట్ల మనుషుల వైఖరిలో విపరీతమైన మార్పులు వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో వన్యప్రాణుల మనుగడపై తీవ్ర ఒత్తిడి చోటు చేసుకుంటుందని తెలిపారు.మనతో పాటు రానున్న తరాలకు కూడా నివాసయోగ్యమైన పరిసరాలు కావాలంటే అన్ని జీవరాసుల మనుగడ, సహజీవన సూత్రాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు. అలాగే మనుషుల నిర్లక్ష్యంతో జరుగుతున్న అటవీ అగ్నిప్రమాదాలను నివారించాలి. అటవీ మార్గాల్లో ప్రయాణాల్లో ప్రతి ఒక్కరూ అప్రమత్తతతో వ్యవహరించాలి. ఎండాకాలం జంతువులు, పక్షుల నీటి వసతికి వీలైనంతగా అందరూ సహకరించాలన్నారు. అటవీ నేరాల అదుపుకు, వన్యప్రాణుల వేట, స్మగ్లింగ్ నివారణకు ప్రతి ఒక్కరూ ప్రభుత్వ యంత్రాంగానికి సహకరించాలని పిలుపునిచ్చారు

తెలంగాణ ప్రభుత్వం
విదేశీ విద్యకు సాయం..

- స్కాలర్‌షిప్ కోసం ఇలా అప్లై చేసుకోండి

టీ మీడియా, మార్చి 3, హైదరాబాద్ : ఎస్సీ విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త తెలిపింది. విదేశాల్లో చదువుకోవాలనుకునే వారి కోసం ఓవర్‌సీస్ స్కాలర్‌షిప్ అందిస్తున్న ప్రకటించింది. ఇందులో భాగంగానే అర్హులైన విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం ప్రకటించింది. ఈ పథకాన్ని ప్రత్యేకంగా రూ. 5 లక్షల లోపు వార్షిక ఆదాయం కలిగిన ఎస్సీ విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త తెలిపింది. విదేశాల్లో చదువుకోవాలనుకునే వారి కోసం ఓవర్‌సీస్ స్కాలర్‌షిప్ అందిస్తున్న ప్రకటించింది. ఇందులో భాగంగానే అర్హులైన విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం ప్రకటించింది. ఈ పథకాన్ని ప్రత్యేకంగా రూ. 5 లక్షల లోపు వార్షిక ఆదాయం కలిగిన ఎస్సీ విద్యార్థుల కుటుంబాల కోసం తీసుకొచ్చారు. ఆసక్తి, అర్హత ఉన్న అభ్యర్థులు telanganaepass.cgg.gov.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు.

ఈ పథకానికి ఎవరు అర్హులంటే..

* దరఖాస్తు చేసుకునే విద్యార్థి కచ్చితంగా 35 ఏళ్లలోపు ఉండాలి.
* 60 శాతం మార్కులతో డిగ్రీ పూర్తి చేసి ఉండాలి.
* ఇక అభ్యర్థులు కచ్చితంగా జీఆర్ఈలో 280 మార్కులు, జీమాట్‌లో 550 మార్కులు సాధించి ఉండాలి.
* అలాగే టోఫెల్‌లో 60 మార్కులు లేదా ఐఈఎల్‌టీఎస్‌లో 6 గ్రేడ్‌ను సాధించి ఉండాలి.
* పీహెచ్‌డీ కోసం దరఖాస్తు చేసుకునే వారు పోస్ట్ గ్రాడ్యుయేషన్‌లో కనీసం 60 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించి ఉండాలి. ఇంజనీరింగ్, మేనేజ్‌మెంట్, సైన్సెస్, అగ్రికల్చర్ సైన్సెస్, మెడిసిన్, సోషల్ సైన్స్ వంటి వాటిలో పీజీ పూర్తి చేసి ఉండాలి. * ఎంత వరకు స్కాలర్ షిప్ లభిస్తుంది..
* అడ్మిషన్ లెటర్ ఆధారంగా రూ. 20 లక్షల వరకు స్కాలర్‌షిప్ అందిస్తారు.

లివన్ వే ఎకానమీ ఫ్లైట్ చార్జీలను ప్రభుత్వమే అందిస్తుంది. విసా ఛార్జీలను ప్రభుత్వమే భరిస్తుంది.

ఏయే దేశాలకు వెళ్లేవారికి..

తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న ఈ స్కాలర్ షిప్ ద్వారా అమెరికా, కెనడా, జర్మనీ, ఫ్రాన్స్, యూకే, సింగపూర్, జపాన్, సౌత్ కొరియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాల్లో చదువుకునే వారికి ప్రభుత్వం స్కాలర్‌షిప్‌ను అందిస్తుంది.

తెలంగాణలో
మార్చి 15 నుండి ఒంటిపూట బడులు

టీ మీడియా, మార్చి 3, హైదరాబాద్ : తెలంగాణలో ఇప్పటికే ఎండలు మండిపోతున్నాయి. ఈ నెల ప్రారంభం నుంచి ఉష్ణోగ్రతలు పెరుగుతూనే ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా పగటి ఉష్ణోగ్రతలు దాదాపు 4 డిగ్రీల మేర పెరిగినట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. వేసవి ప్రారంభానికి ముందు రాష్ట్రంలో 32 నుంచి 37 డిగ్రీల మధ్య పగటి ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న వేళ.. తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం తీసుకున్నారు. పగటిపూట ఎండలు తీవ్రంగా ఉండడంతో తెలంగాణలో హాఫ్ డే స్కూళ్లను నడపాలని రాష్ట్ర విద్యాశాఖ నిర్ణయించింది. మార్చి 15 నుంచి రాష్ట్రంలోని పాఠశాలల్లో ఒకపూట తరగతులు నిర్వహించాలని చెప్పారు. రాష్ట్రంలోని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రయివేటు పాఠశాలల్లో ఏప్రిల్ 23 వరకు ఒక పూట భోజనం పెట్టాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో పాఠశాలలు ఉదయం 8 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం 12.30 గంటల వరకు కొనసాగుతాయి. మధ్యాహ్నం 12.30 గంటలకు విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని అందించనున్నారు. అయితే 10వ తరగతి కేంద్రాలు ఉన్న పాఠశాలల్లో మధ్యాహ్నం నుంచి తరగతులు నిర్వహించనున్నట్లు విద్యాశాఖ తెలిపింది. ఈ పాఠశాలల్లో ముందుగా మధ్యాహ్న భోజనం అందించి ఆ తర్వాత తరగతులు కొనసాగుతాయి. 10వ తరగతి పరీక్షలు ముగిసిన తర్వాత యథావిధిగా ఉదయం తరగతులు నిర్వహిస్తామని రాష్ట్ర విద్యాశాఖ తెలిపింది. విద్యార్థుల పరీక్షల అనంతరం వేసవి సెలవులపై ప్రకటన చేస్తామని విద్యాశాఖ తెలిపింది.

సీఎం రేవంత్‌ను కలిసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే

టీ మీడియా, మార్చి 3, హైదరాబాద్: వీకెండ్ వచ్చిందంటే ఒక వికెట్ పడినట్టే అనుకోవాలా..ఆదివారం వచ్చిందంటే క్రమం తప్పకుండా బీఆర్ఎస్ నేతల్లో ఎవరో ఒకరు సీఎం రేవంత్‌ను కలుస్తుండడం ఇప్పుడు హాట్ టాపిక్ అయ్యింది భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు. మంత్రి పొంగులేటితో కలిసి సీఎం రేవంత్‌రెడ్డిని కుటుంబ సమేతంగా కలిశారాయన.గత కొంతకాలంగా కాంగ్రెస్‌లో చేరుతారంటూ ప్రచారం జరుగుతోంది. ఉమ్మడి జిల్లా నుంచి %దీ=నా% గుర్తుపై గెలిచిన %మీనా% వెంకట్రావే. ఆయన ఇప్పుడు ను కలవడం సంచలనమైంది. అందరూ చెప్పినట్టే ఈయన కూడా నియోజకవర్గ అభివృద్ధి పనుల కోసమే %జవీ%ను కలిసినట్టు చెప్తున్నారు. రిజల్ట్ వచ్చినరోజే వెంకట్రావు కాంగ్రెస్‌లో చేరుతున్నారని వార్తలొచ్చాయ్.. ఇప్పుడు మర్యాదపూర్వకంగా %జవీ%ను కలిసారు. పార్లమెంట్ ఎన్నికలకు ముందు ఈ పరిణామం ఆసక్తికరంగా మారిందఇప్పుడే కాదు.. జనవరిలో ఉమ్మడి మెదక్‌జిల్లాకు చెందిన నలుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కూడా సీఎం రేవంత్‌రెడ్డి కలిశారు. వారిలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మా రెడ్డి, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు ఉన్నారు. వారంతా పార్టీ మారుతున్నారని పెద్దయెత్తున ప్రచారం జరగడంతో ఆ నలుగురు మరీ మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఖండించారు. కేవలం మెదక్‌జిల్లాకు సంబంధించి పలు అంశాలపై చర్చించేందుకే సీఎం రేవంత్‌ను కలిశామని చెప్పుకొచ్చారు.ఆ తర్వాత వారం రోజులకే రాజేంద్రనగర్ ప్రకాశ్‌గౌడ్ కూడా సీఎం రేవంత్‌ను కలవడం గులాబీ శ్రేణుల్లో గుబులు రేపింది. అయితే నియోజకవర్గ అభివృద్ధి పనులకోసమే ముఖ్యమంత్రిని కలిశానని ఆయన వివరణ ఇచ్చారు. అటు, పట్నం మహేందర్‌రెడ్డి సతీమణి సహా మరికొందరు కాంగ్రెస్‌లో చేరారు. తీగల కృష్ణారెడ్డి, బొంతు రామ్మోహన్ లాంటివాళ్లు హస్తం గూటికే చేరుకున్నారు. ఇవన్నీ ఇప్పటికే చర్చనీయాంశమైతే.. ఇప్పుడు భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు.. మంత్రి పొంగులేటితో కలిసి సీఎం రేవంత్‌ను కలవడం కలకలం రేపుతోంది.

దేశంలో డ్రగ్స్ ప్రధాన సమస్యగా మారింది

- సందీప్ శాండిల్య

టీ మీడియా, మార్చి 3, హైదరాబాద్: దేశంలో డ్రగ్స్ ప్రధాన సమస్యగా మారిందని టీఎస్ న్యాబ్ డైరెక్టర్ సందీప్ శాండిల్య అన్నారు. హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ కేంద్రంలో మాదకద్రవ్యాల నివారణపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ఒంటరితనం అనుభవించేవారు వీటి బారిన పడుతున్నారని తెలిపారు. పిల్లలను తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలని సూచించారు. స్కూళ్ల వరకు డ్రగ్స్ చేరుతున్నట్లు చాలా వార్తలు చూశానని హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఇది ఆందోళనకరమైన విషయమని చెప్పారు. 'పాన్ షాపులోనూ డ్రగ్స్ దొరుకుతున్నాయి. దేశం మొత్తం మీద ఇవి ప్రభావం చూపిస్తాయి. వీటి వల్ల వచ్చే డబ్బును ఉగ్రవాద కార్యకలాపాలకు వాడుతున్నారు. స్కూళ్లలో డ్రగ్స్ నిర్మూలన కమిటీలు ఏర్పాటు చేయాలి' అని ఆయన సూచించారు. యువత డ్రగ్స్ బారిన పడుతున్నారని రాచకొండ సీపీ తరుణ్ జోషి ఆందోళన వ్యక్తం చేశారు. వీటి నివారణకు అవగాహన కల్పించడం చాలా ముఖ్యమని తెలిపారు. మాదక ద్రవ్యాలు మానవ మనుగడకే ప్రమాదకరమని సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి హెచ్చరించారు.

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు
సర్వం సిద్ధం

- ఈ నెల ఆరవ తేదీ నుండి శివరాత్రి బ్రహ్మోత్సవాలు
- భక్తులకు దర్శనం కోసం ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు
- ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి

టీ మీడియా, మార్చి 3, మహానంది: మహానంది క్షేత్రంలో వచ్చే శివరాత్రి బ్రహ్మోత్సవాలకు భక్తులకు కావలసిన అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి ఆదివారం విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈనెల ఆరవ తేదీ నుండి 11వ తేదీ వరకు ఆర్జిత సేవలు నిలుపుదల చేసినట్లు ఈఓ తెలిపారు. దీనితో పాటు ఆరవ తేదీ నుండి 11వ తేదీ వరకు క్షేత్రంలోని లోపలి కోనేరులో భక్తులకు పుణ్య స్నానాలు అనుమతి లేదని, బయట ఉన్న కోనేరులలో మాత్రమే పుణ్య స్నానాలు ఆచరించడానికి అనుమతిస్తున్నట్లు ఈవో పేర్కొన్నారు. క్షేత్ర పరిధిలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు గాను అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. భక్తులు ఇబ్బంది పడకుండా ఉండేందుకు గాను దర్శనం కోసం ప్రత్యేక టికెట్ కౌంటర్లు మరియు క్యూలైన్లను సిద్ధం చేసినట్టు తెలిపారు. క్యూలైన్లలో భక్తులకు కావాల్సిన త్రాగునీరు, మజ్జిగా మరియు బిస్కెట్ లను దాతల సహకారంతో అందించనున్నట్లు తెలిపారు. శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో పాల్గొనే భక్తులకు వాహనాలు నిలుపుదల చేసేందుకు పది ఎకరాల్లో పార్కింగ్ ఏర్పాట్లు చేశామన్నారు. భక్తులు వాహనాలు నిలుపు స్థలాల్లో మరియు ప్రధాన కూడళ్లలో భక్తులకు అవసరమగు త్రాగునీటితోపాటు, మజ్జిగ కూడా దాతల సహకారంతో వితరణ చేయనున్నట్లు పేర్కొన్నారు. 8వ తేదీ మహా లింగోద్భవం సందర్భంగా ప్రతి భక్తుడికి లింగోద్భవ కాల మహా రుద్రాభిషేకం తిలకించే భాగ్యాన్ని కల్పిస్తున్నట్లు తెలియజేశారు. అదే రోజు భక్తుల కాలక్షేపం కోసం వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా కోలాటం, చెక్కభజన, తోలుబొమ్మలాట తదితర కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. లింగోద్భవ కార్యక్రమం అనంతరం 9వ తేదీ తెల్లవారుజామున స్వామి అమ్మవార్ల కళ్యాణానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. క్షేత్రానికి వచ్చిన భక్తులు స్వామి అమ్మవార్ల కళ్యాణం తిలకించేందుకు ప్రత్యేక స్క్రీన్లు ఏర్పాటు చేసి కూడళ్లలో భక్తులు తిలకించే విధంగా తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. శివరాత్రి బ్రహ్మోత్సవాలకు వేల సంఖ్యలో భక్తులు క్షేత్రానికి స్వామ్యమాలు ప్రశాంతంగా వస్తుంటారు కావున వారి కోసం 1,20,000 లడ్డు ప్రసాదాలు తయారుచేసి నిల్వ ఉంచేందుకు తగు ఏర్పాటు చేశామన్నారు.మహాశివరాత్రి సందర్భంగా వచ్చే భక్తుల కొరకు మహానంది దేవస్థానం మూడు రోజులపాటు ప్రతిరోజు దాదాపు వెయ్యి మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. దేవస్థానం నిర్వహించే అన్న ప్రసాద వితరణతో పాటు అన్ని కుల సంఘాల వారు కూడా భక్తుల కోసం రుచికరమైన భోజనం ఏర్పాట్లకు సిద్ధంగా ఉన్నారన్నారు. రథోత్సవం కార్యక్రమంలో భాగంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు గాను పోలీస్, రెవెన్యూ, దేవస్థానం మరియు ఇతర శాఖల సహాయ సహకారాలతో సమన్వయంతో దిగ్విజయంగా పూర్తి చేయడానికి సిద్ధం చేసినట్టు తెలిపారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భక్తులకు వైద్య పరంగా ఇబ్బంది కలగకుండా ఉండేందుకు గాను తిమ్మాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆధ్వర్యంలో రెండు మెడికల్ క్యాంపులు, జె ఎస్ డబ్ల్యూ సిమెంట్ ఆధ్వర్యంలో ఒకటి స్థానిక ఆర్ఎంపీలతో ఒకటి మెడికల్ క్యాంపులు క్షేత్ర పరిధిలో ఏర్పాటు చేయడంతో పాటు 108, 104 ఒక్కొక్క వాహనం సిద్ధంగా ఉంచనున్నట్టు తెలిపారు . ఏదైనా అనుకోకుండా అగ్ని ప్రమాదం సంభవిస్తే ఎదుర్కోవడానికి సిద్ధంగా అగ్నిమాపక శకటాన్ని కూడా అందుబాటులో ఉంటుందని ఈవో తెలిపారు.

పల్స్ పోలియో ప్రారంభించిన కార్పొటర్ కర్నాటి కృష్ణ

టీ మీడియా,మార్చి 3ఖమ్మం :.:పల్స్ పోలియో కార్యక్రమం లో భాగంగా స్థానిక 41 వ డివిజన్ లోని అంగన్ వాడి స్కూల్ కేంద్రాలలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని స్థానిక కార్పొరేటర్ కర్నాటి క్రిష్ణ అధివారం ప్రారంభించినారు .ఈ సందర్భం గా కర్నాటి క్రిష్ణ మాట్లాడుతు మన డివిజన్ లోని 5 సంవత్సరాల లోపు పిల్లలందరికి తప్పని సరిగా ఈ పల్స్ పోలియో చుక్కలు వేయించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ స్వప్న ' ఆశ వర్కర్ వెంకటరత్నమ్మ ' నర్సింగ్ స్టూడెంట్స్ శ్యామల, మానస స్థానికులు పాల్గొన్నారు

పోలియో రహిత సమాజాన్ని నిర్మించడం మనందరి బాధ్యత

- పోలియో గురించి అవగాహన కల్పించిన

- యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు

టీ మీడియా, మార్చి 3, వనపర్తి బ్యూరో : 5 సం లోపు చిన్నారులకు పోలియో వేయించడం మన భాద్యత యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు . ఖిల్లా గణపురం మండల కేంద్రంలో ముదిరాజ్ కమిటీ హాల్ లో ఏర్పాటుచేసిన పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు మాట్లాడుతూ పోలియో చుక్కలు అనేది బిడ్డ అంగవైకల్యాన్ని ఎదుర్కొనే ఏకైగా మార్గమని,సంబంధిత ప్రాంతలో 5 సంవత్సరాల లోపు చిన్నారుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి చిన్నారులకు పోలియో వేయించడం జరిగింది.పోలియో రహిత సమాజాన్ని నిర్మించడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని, మనదేశం పోలియో రహిత దేశంగా గుర్తించబడినప్పటికీ ఇతర దేశాలలో సంక్రమించడం వల్ల ముందు జాగ్రత్తతో ఈ మహమ్మారి వ్యాధిని నివారించడానికి ప్రభుత్వం అంగన్వాడీ ఆశా వర్కర్లు డాక్టర్ల పల్స్ పోలియో కార్యక్రమాలు చేపట్టడం మంచి కార్యక్రమమని తెలియజేశారు. నిండు జీవితానికి రెండు చుక్కలు పోలియో చుక్కలు వేయించి మన చిన్నారుల జీవితాలను కాపాడుకుందాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యువ శక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు. ఆశా వర్కర్ తార, అంగన్వాడి టీచర్ ఇందిరా, చిన్నారులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పిల్లలకు పోలియో చుక్కలు వేసిన అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్

- ద్వారపోగు వెంకటేష్

టీ మీడియా, మార్చి 3, వనపర్తి బ్యూరో : వనపర్తి జిల్లా కేంద్రంలో ఆదివారం రోజు రాష్ట్ర వ్యాప్తంగా జరిగే పల్స్ పోలియో సందర్భంగా వనపర్తి పట్టణంలో 21వ వార్డులో కర్రెమ్మ గుడి దగ్గర ఉన్న కమిటీ హాల్ దగ్గర పల్స్ పోలియో కేంద్రం దగ్గర 5 సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేసిన టిపిసిసి కాంగ్రెస్ పార్టీ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్వారపోగు వెంకటేష్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు తప్పకుండా వేయించాలని వార్డులో ఉండే ప్రజలకు తెలియజేశారు. నిండు జీవితానికి రెండు చుక్కలు పోలియోపై విజయం సాధిద్దాం పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం అన్నారు. పల్స్ పోలియో కార్యక్రమంలో 21వ వార్డుకు చెందిన ఆపోగు సూరి, ఆశా వర్కర్ నిర్మల, అంగన్వాడి టీచర్ డి లక్ష్మి, ఆశ వర్కర్ డి భాగ్య జిఎన్ఎమ్ లవణ్య తదితరులు పాల్గొన్నారు.

నిండు జీవితానికి రెండు చుక్కలు

టీ మీడియా, మార్చి 3, వనపర్తి బ్యూరో : వనపర్తి జిల్లా కేంద్రంలోని బండార్ నగర్ 24వ వార్డులో పోలియోచుక్కలు టిఆర్ఎస్ యువజన నాయకుడు వజ్రాల రమేష్ దగ్గర ఉండి పోలింగ్ చుక్కలు వేయించడం జరిగింది.5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు తప్పకుండా వేయించాలని వార్డులో ఉండే ప్రజలకు తెలియజేశారు నిండు జీవితానికి రెండు చుక్కలు పోలియోపై విజయం సాధిద్దాం పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో పుష్ప, ఈనీల విద్యులత, ప్రవంతి తదితరులు పాల్గొన్నారు.

అంగవైకల్యాన్ని శాశ్వతంగా పారద్రోలేందుకు పల్స్‌పోలియో

- టీటీడీ ఈవో

టీ మీడియా, మార్చి 3, తిరుమల : సమాజం నుంచి అంగవైకల్యాన్ని పారద్రోలేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న పల్స్‌పోలియోను విజయవంతం చేయాలని టీటీడీ ఈవో ధర్మారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం దేశవ్యాప్తంగా నిర్వహించిన పల్స్‌పోలియో కార్యక్రమంలో భాగంగా తిరుమల శ్రీవారి ఆలయం వద్ద ఆయన చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు.ఆయన మాట్లాడుతూ తిరుమలలో 25 ప్రాంతాలలో పల్స్‌పోలియో కేంద్రాలను ఏర్పాటు చేశామని వెల్లడించారు. ఉదయం 6 నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరిగే పల్స్‌పోలియో కార్యక్రమంలో భక్తులు, స్థానికులు 0 నుండి 5 సంవత్సరాల లోపు చిన్నారులకు విధిగా పల్స్‌పోలియో చుక్కలు వేయించాలని కోరారు. రెండు చుక్కలు చిన్నారుల జీవితాలకు ఎంతో మేలు చేస్తాయని చెప్పారు.

ద్వేషపూరితమైన ఆధిపత్య వాద రాజకీయాలను వ్యతిరేకిద్దాం

- తెలంగాణ రాష్ట్ర భారత జాతీయ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు డిమాండ్

టీ మీడియా, మార్చి 3, చింతల పాలెం : ద్వేష పూరితమైన ఆధిపత్య వాద రాజకీయాలను పూర్తిగా వ్యతిరేకిస్తామని రాష్ట్ర జాతీయ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఉస్తేల సృజన అన్నారు. ఆదివారం చింతల పాలెం మండల కేంద్రంలో మాట్లాడుతూ..మార్చి ఎనిమిదిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ మార్చి ఒకటి నుండి 10 వరకు ఉత్సవాలను పండగ వాతావరణం రాష్ట్ర జిల్లా మండల కేంద్రాలలో ఎక్కువ మహిళల్ని పాల్గొని మహిళల హక్కులను మహిళల రక్షణ కొరకు మహిళల సాధికారత కొరకు మహిళా బిల్లు కొరకు మహిళల స్వేచ్ఛ కోసం పోరాటాలు చేసి సాధించుకున్నా ము ప్రస్తుత ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చినటువంటి హామీలను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కొన్ని పథకాలను అమలు చేసిన వాటికి అభినందనలు తెలియజేస్తున్నామని, ఇంకా అమలు చేయవలసినది ఇంకా ఉన్నాయని, వాటిని వెంటనే అమలు చేయాలని, రాష్ట్రంలో కిడ్నాప్లు వ్యభిచార గృహాలను హైవే రోడ్లపై ఆక్సిడెంట్లను అరికట్టాలని, సమాన పనికి సమాన వేతనం మహిళలకు కూడా వర్తించాలని, అన్ని రంగాలలో మహిళలు ముందుండి పోరాటాలు చేస్తున్నారని, భారతదేశంలో బిజెపి కులమతాల రెచ్చగొట్టి మతకలహాలను పెంచి పోషిస్తున్నదని, రాష్ట్రంలో అన్ని రంగాలలో మహిళలను ముందుకు పోయే విధంగా ఆర్థిక స్వశక్తిని పెంపొందించే విధంగా ప్రభుత్వాలు పనిచేయాలని, అన్ని రంగాలలో మహిళలకు సహాయం సహకారాలు అందించాలని, రాష్ట్రవ్యాప్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8 ఘనంగా నిర్వహించాలని, విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నామని అన్నారు. మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం వార్షికోత్సవాలు మార్చి 1 నుండి పదో తారీకు వరకు రాష్ట్రవ్యాప్తంగా మార్చి వార్షికోత్సవాలు అన్ని జిల్లాలలో మండలాలలో గ్రామస్థాయిలో మహిళల్ని చైతన్యవంతం చేయడం కోసం మహిళల హక్కుల కోసం ఒక పండగ వాతావరణం తీసుకురావాలని, ఆమె అన్నారు.

పూజా కార్యక్రమంలో పాల్గొన్న - ఏఐపిసీ స్టేట్ కో ఆర్డినేటర్ డాక్టర్ జి ఆదిత్య రెడ్డి

టీ మీడియా, మార్చి 3, వనపర్తి బ్యూరో : పెద్దమందడి మండలం లోని జంట గ్రామాలైన బలిజపల్లి, జంగమాయిపల్లి గ్రామాలలో శివ స్వాముల ఇరుముడి పూజా కార్యక్రమంలో వనపర్తి యువ నాయకులు తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి తనయుడు ఏఐపిసీ స్టేట్ కో ఆర్డినేటర్ డాక్టర్ జి ఆదిత్య రెడ్డి పాల్గొన్నారు. సందర్భంగా శివ స్వాములు ఆదిత్య రెడ్డిని శాలువాతో సన్మానం చేశారు.

ఆర్థిక సహాయం అందజేసిన డా. జిల్లెల ఆదిత్య రెడ్డి

టీ మీడియా, మార్చి 3, వనపర్తి బ్యూరో : వనపర్తి మండలం వెంకటాపురం గ్రామంలో గొల్ల చెన్నయ్య అకస్మాత్తుగా మరణించడంతో యువ నాయకుడు డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి ఆ కుటుంబానికి 4000/- రూపాయలు ఆర్థిక సహాయం కొండా రామేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా ఆదివారం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మైహోం సిమెంట్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో ఉచిత మహా ప్రజా వైద్య శిబిరం

- వైద్యసేవలు అందించిన నిపుణుల బృందం

టి మీడియా, మార్చి 3, మేళ్ళ చెరువు : కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ లో భాగంగా మై హోం సిమెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేళ్లచెరువు కామినేని హిస్పిటల్స్ హైదరాబాద్ సౌజన్యముతో మేళ్లచెరువు నందు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సంస్థ ప్రెసిడెంట్, యూనిట్ హెడ్ ఎన్. శ్రీనివాసరావు స్థానిక కాంగ్రెస్ నాయకులు శాగంరెడ్డి గోవిందరెడ్డి తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా యూనిట్ హెడ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. మై హోం సిమెంట్స్ ఆధ్వర్యంలో సి.ఎస్.ఆర్ కార్యక్రమాల క్రింద ప్రతీ ఏటా పరిసర గ్రామాల యందు ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు, ఈ వైద్య శిబిరం నందు అధిక రక్తపోటు, మధుమేహం, గుండె మూత్రపిండములు స్త్రీలకు సంబంధించిన వ్యాధులు, చిన్న పిల్లలకు వచ్చే వ్యాధుల కు ఉచితంగా పరీక్షలు చేసి మందులు అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలను గ్రామస్తులు వినియోగించుకోవాలని ఆయన అన్నారు. పరిసర గ్రామాల అభివృద్ధికి సంస్థ ఎప్పుడూ ముందుంటుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సూర్యాపేట జిల్లా ప్రభుత్వ ఉప వైద్య శాఖ అధికారి నిరంజన్ పరిశీలించారు.

ఈ ఉచిత వైద్య శిబిరము నందు సుమారు 600 మంది స్థానిక ప్రజలకు ఉచితంగా పరీక్ష చేసి మందులు అందజేసినట్లు అలాగే కామినేని వైద్య బృందం డాక్టర్ బేగ్, కార్డి యాలజిస్ట్, డాక్టర్ అనూష, యం.డి (జనరల్ మెడిసిన్),డాక్టర్ వర్షిణి,గైనకాలజిస్ట్,

డాక్టర్ సంతోష్ (పిడియాట్రిక్) పాల్గొన్నట్టు సంస్థ వైద్య అధికారి డాక్టర్ సాయి కిరణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామ పంచాయతీ సెక్రటరీ నాగేంద్ర బాబు, కామినేని హాస్పిటల్ పి.ఆర్.ఓ అనురాగ్, ఉపేందర్,సంస్థ అడ్వైజర్ జగన్నాధ రావు,ఏజియం శ్రీనివాస్, హెల్త్ ఆఫీసర్ శ్రీను, నాయుడు పాల్గొన్నారు.

నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు

- కౌన్సిలర్ పెండెం నాగన్న యాదవ్

టీ మీడియా, మార్చి 3, వనపర్తి బ్యూరో : వనపర్తి జిల్లా కేంద్రంలోని కేడిర్ నగర్ 32 వ వార్డ్ లో కౌన్సిలర్ పెండెం నాగన్న యాదవ్ 0-5 సం.లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరిగింది. కౌన్సిలర్ మాట్లాడుతూ మన పిల్లల బంగారు భవిష్యత్తుకు ప్రతి సంవత్సరం రెండు పోలియో చుక్కలు వేయిదం పోలియో రహీత సమాజం కొరకు మన వంతు బాధ్యత . జీవితానికి రెండు చుక్కలు పోలియోపై విజయం సాధిద్దాం పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం అన్నారు.

టీ మీడియా, మార్చ్ 3, రామకృష్ణాపూర్ : క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ లోని అల్లూరి సీతారామరాజు నగర్ లో ఒకటవ వార్డుకౌన్సిలర్ పోగుల మల్లయ్య ఆధ్వర్యంలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ పుట్టిన శిశువు నుండి ఐదు సంవత్సరాల పిల్లల వరకు పల్స్ పోలియో చుక్కలను వేయించడం వల్ల పిల్లలను అంగవైకల్యం బారిన పడకుండా కాపాడిన వాళ్ళమవుతామన్నారు. కాబట్టి ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సిస్టర్ పుష్పలత, ఆశా వర్కర్లు జ్యోతి, సునీత వార్డు ప్రజలు, పిల్లలు పాల్గొనడం జరిగింది.

చక్కని భవితకు తీయ్యని చుక్కలు ఎంతో మేలు

టీ మీడియా, మార్చి 3, మహానంది: చక్కని భవితకు తీయ్యని చుక్కలు ఎంతో మేలు అని రాష్ట్ర మలేరియా డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ రామనాథం అన్నారు. ఆదివారం మహానంది మండలంలోని తిమ్మాపురం, గాజులపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోని 143 పోలింగ్ కేంద్రాలలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 7,791 మంది చిన్నారులకు పోలియో చుక్కలను వైద్య సిబ్బంది , ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది వేశారు. మొబైల్ ద్వారా 102, ట్రాన్సిస్ పాయింట్ల ద్వారా 122 మంది చిన్నారులకు వేశారు. ఈ పల్స్ పోలియో కార్యక్రమాన్ని రాష్ట్ర మలేరియా డిప్యూటీడైరెక్టర్ డాక్టర్ రామనాథం పరిశీలించి, మారుమూల గ్రామాల్లోని చెంచుగూడాల్లోని చిన్నారులకు మానసిక ఆరోగ్యాన్ని అందించడం కొరకు ఈ పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. అనంతరం పలు పల్స్ పోలియో కేంద్రాలను ఆయన పరిశీలించి, పలు సూచనలు చేశారు. ఈయన వెంట నంద్యాల డివిజన్ మలేరియా నివారణ అధికారి డాక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి, డాక్టర్ భగవాన్ దాస్, డాక్టర్ వెంకట్ రెడ్డి, ఎంపీహెచ్ఈ హుస్సేన్ రెడ్డి తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు. వీరితో పాటు మహానంది క్షేత్రానికి వచ్చి వెళ్లే భక్తుల చిన్నారులకు పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు.

పోలియో చుక్కలు వేయించండి - పోలియో మహమ్మారిని నివారించండి - ఎంపీపీ

టి మీడియా, మార్చి 3, మేళ్ళ చెరువు రూరల్ : మెళ్లచేరువు మండలం రామాపురం గ్రామంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని మేళ్లచెరువు ఎంపీపీ కొట్టే పద్మ సైదేశ్వర రావు ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. 5 సం.లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించి, పోలియో మహమ్మారిని తరిమి కొట్టాలని తెలియజేశారు. కార్యక్రమంలో ఏఎన్ఎం, అంగన్వాడీ టీచర్లు ,ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

టి మీడియా, మార్చి 3, హుజూర్ నగర్ : ఆదివారం నాడు జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని పాత బస్టాండ్ లో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రంలో రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ హుజూర్ నగర్ డివిజన్ అధ్యక్షులు షేక్ మన్సూర్ అలీ పాల్గొని ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. పాత బస్టాండ్ కు వచ్చే బస్సులలోని ప్రయాణికుల తల్లిదండ్రుల చిన్నపిల్లలకు అడిగి మరీ పోలియో చుక్కలు వేశారు. బస్సులలోని ప్రయాణికులకు తల్లిదండ్రులకు తమ చిన్న పిల్లలకు తప్పనిసరిగా బాధ్యతగా మార్చి 3 ఆదివారం నాడు మార్చి 4 సోమవారం నాడు మార్చి 5 మంగళవారం తేదీ లలో జాతీయ, రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమంలో అప్పుడే పుట్టిన పిల్లల దగ్గర నుంచి 5 సంవత్సరాల లోపు చిన్నపిల్లలకు పోలియో చుక్కలు వేయించి పోలియో మహమ్మారి నుంచి రక్షణ పొందాలని ఈ విషయంలో ఆర్.ఎం.పి పి.ఎం.పిలు తమ తమ పరిధిలోనీ పేద ప్రజలకు తండాలలో గూడెలలో మారుమూల ప్రాంతాల్లో నివసించే నిరక్షరాస్యులకు అవగాహన కల్పించి పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించుకునేటట్లు చూడాలని మన్సూర్ అలీ కోరారు .ఈ కార్యక్రమంలో పాత బస్టాండ్ హుజూర్నగర్ పల్స్ పోలియో కేంద్రం అంగన్వాడీ సిబ్బంది శాంతా రాజ్యం సునీతారెడ్డి, గోవర్ధనమ్మ మల్లీశ్వరి, పాల్గొని ఉదయం నుంచి సాయంత్రం వరకు ఐదు సంవత్సరాలలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు .

చిన్నారులను పోలియో మహమ్మారి నుండి సంరక్షిద్దాం - రాష్ట్ర వికలాంగుల మాజీ కార్యదర్శి బీమా ప్రభాకర్ శెట్టి

టీ మీడియా, మార్చి 3, వనపర్తి బ్యూరో : కనిమెట్ట గ్రామంలో పోలియో చుక్కల వేయిస్తున్న క్రమంలో చంటి బిడ్డ రోగ నిరోధక శక్తిని పెంచే సంజీవని పోలియో చుక్కలు వేయిద్దాం పోలియో రహిత సమాజాన్ని స్థాపిద్దాం.మార్చి 3, 2024, ఆదివారం రోజున దేశ వ్యాప్తంగా జరిగే పల్స్ పోలియో కార్యక్రమంలో 5 సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించండి అని బీమా ప్రభాకర్ శెట్టి తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త సువర్ణ, ఆశా కార్యకర్తలు భాగ్యలక్ష్మి, జరీనా బేగం తదితరులు పాల్గొన్నారు.

గౌడ సంఘం ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన మంత్రులు

టీ మీడియా, మార్చి 3, వనపర్తి బ్యూరో : మహబూబ్ నగర్ ఏఎన్ఎస్ ఫంక్షన్ హాల్లో జరిగిన మహబూబ్ నగర్ పార్లమెంట్ గౌడ సంఘం ఆత్మీయ సమ్మేళన సమావేశానికి హాజరైన రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్, జూపల్లి కృష్ణారావు, సీడబ్ల్యూసి ఆహ్వానితులు వంశీ చంద్ రెడ్డి ,మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి,మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నెం శ్రీనివాస్ రెడ్డి ,దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి , మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబెదుల్లా కోత్వాల్ , కాంగ్రెస్ పార్టీ యూత్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి , గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాగరాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

శివాలయ ప్రధాన అర్చకుడికి

అర్చక ఆధ్యాత్మిక సార్వభౌమ బిరుదు ప్రదానం

టి మీడియా, మార్చి 3, మేళ్ళ చెరువు : హైదరాబాదులోని హరిహర కళాభవన్ లో సివి రామన్ సంస్థ ఆధ్వర్యంలో వివిధ విభాగాలలో సేవా తత్పరులు, ఉభయ రాష్ట్రాలలో ఉన్నటువంటి ప్రముఖులను గుర్తించి వారికి వివిధ రకముల బిరుదులు, సత్కారాలు ఇచ్చి సత్కరిస్తున్న సివి రామన్ సంస్థ దానిలో భాగంగా మేళ్ళ చెరువు మండల కేంద్రానికి చెందిన . నల్లగొండ జిల్లా అర్చక సంఘం మాజీ అధ్యక్షుడు క్రీ.శే. కొండపాక వెంకటేశ్వర శర్మ మొదటి సంతానమైన శివ విష్ణు వర్ధన శర్మ కు లి అర్చక ఆధ్యాత్మిక సార్వభౌమలి అవార్డును ఆదివారం హరిహర కళాభవన్ లో అందజేశారు. ఈ సందర్భంగా విష్ణు వర్ధన శర్మ మాట్లాడుతూ.. ఈ అర్చక ఆధ్యాత్మిక సార్వభౌమ బిరుదును ఇచ్చి సత్కరించిన సి.వి. రామన్ సంస్థ కు నా కృతజ్ఞతలు. ఈ బిరుదును ఇచ్చినందుకు నాలో బాధ్యత , అంకిత భావం పెరిగిందని ఆనందం వ్యక్తం చేశారు.

ఎస్సి హాస్టల్లో అవగాహన కార్యక్రమం

టీ మీడియా, మార్చి 3, వనపర్తి బ్యూరో : వనపర్తి జిల్లా కేంద్రంలో బండా నగర్ 24వ వార్డులోని ఎస్సి హాస్టల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో వాడన్ పద్మజ, జగన్మోహన్, అంకులయ్య, పద్మ, వైష్ణవి, భవాని, అర్చన, గాయత్రి, శిరీష, అస్మిత, దీపిక, పల్లవి, గాయత్రి, ప్రీతి, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

స్వామివారికి 1.25 కేజీల వెండి ధారా పాత్ర విరాళం

టీ మీడియా, మార్చి 3, మహానంది: మహానంది పుణ్యక్షేత్రంలోని శ్రీ మహానందీశ్వర స్వామి వార్లకు 1.25 కేజీల వెండి గల ధారాపాత్రను విరాళంగా భక్తులు అందజేశారు. ఆదివారం నంద్యాలకు చెందిన మారం వెంకటసుబ్బయ్య, శమంతకమణి దంపతులు ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి కి స్వామివార్లకు 1.25కేజీల బరువుగల వెండి ధారాపాత్రను భక్తితో అందజేశారు.దాతలు విరాళంగా అందజేయగా, ఈవో వారిని అభినందించి,శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

దశదిన కర్మకు హాజరైన ఆదిత్య రెడ్డి

టీ మీడియా, మార్చి 3, వనపర్తి బ్యూరో : గోపాల్ పేట మండలం మున్నూరు గ్రామంలో సత్యం అమ్మ దశదిన కర్మకు హాజరైన ఏఐపిసి స్టేట్ కోఆర్డినేటర్ మెడికల్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి రావడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గోపాల్ పేట మండల మాజీ జడ్పిటిసి రాజేశ్వర్ రెడ్డి, మండల జనరల్ సెక్రెటరీ జిల్లెల ప్రవీణ్ రెడ్డి, దీరుమల్లు రాజు, శీను, మాజీ ఎంపిటిసి విజయుడు పాల్గొనడం జరిగింది.

మున్సిపాలిటీ కేంద్రంలో కాంగ్రెస్ నాయకుల సమావేశం

టీ మీడియా, మార్చి 3, వనపర్తి బ్యూరో : రాబోయే పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి వంశి చందర్ రెడ్డి భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ నాయకులు సమావేశంలో తెలిపారు. బిఆర్ఎస్ చేసిన అసత్య ప్రచారాలు నమ్మక ద్రోహాలు ప్రజలు నమ్మబోరని హితవు పలికారు. తెలంగాణ రాష్ట్ర అప్పుల ఊబిలో చేసిన ప్రభుత్వం ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎదిరించాలని చూస్తుంది. కానీ ప్రజలను ఆరు గ్యారెంటీలు అమలు చేసి తీరుస్తుందని ఆ కడుపు మంటతో ఏం చేస్తున్నారో వాళ్ళకే తెలుస్తలేదని తెలిపారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు దిశగా ప్రతి ఒక్కరు పని చేస్తారని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఎండి రహమతుల్లా, రాయచూర్ పరమేష్, నల్గొండ శ్రీనివాసులు, నియోజకవర్గం ఇంచార్జి తులసిరాజ్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి గంగాధర్ గౌడ్, అజ్మతుల్లా, గడ్డం శీను, గంగాధర్ , అబ్దుల్లా, చాపత శీను, గాండ్ల రఘు , రఘు గౌడ్ ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

బారాస నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన జింకల కృష్ణయ్య

- రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు.ఏఐసిసి కార్యదర్శి

- డాక్టర్ జి. చిన్నారెడ్డి

టీ మీడియా, మార్చి 3, వనపర్తి బ్యూరో : వనపర్తి పట్టణ కేంద్రానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకులు ముదిరాజ్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బారాస నుంచి జింకల కృష్ణయ్య వారి కుమారుడు రాజు కాంగ్రెస్ పార్టీలో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు శ్రీ డాక్టర్ జి చిన్నారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. పెద్దలు మాట్లాడుతూ పార్లమెంట్ ఎలక్షన్లలో అందరూ కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఫిషర్మెన్ జిల్లా చైర్మన్ నందిమల్ల యాదయ్య ముదిరాజు, సింగిల్ విండో మాజీ చైర్మన్ ఐ సత్య రెడ్డి,అల్వాల లక్ష్మీకాంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వివాహానికి హాజరైన ఆదిత్య రెడ్డి

టీ మీడియా, మార్చి 3, వనపర్తి బ్యూరో : గోపాల్ పేట మండలం ఏదుల గ్రామంలో గోపాల్ పేట మండల ఎన్ఎస్యుఐ అధ్యక్షుడు జానకి రామ్ వివాహానికి హాజరైన మాజీ మంత్రి తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి పెద్ద కుమారుడు ఏఐపిసి స్టేట్ కోఆర్డినేటర్ డా. జిల్లెల ఆదిత్య రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించ

కమలం గూటికి బిఆర్ఎస్ కీలక నేత?

టీ మీడియా, మార్చి 3,వరంగల్: జిల్లాలో గులాబీ పార్టీకి మరో భారీ షాక్ తలిగింది. బీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ పార్టీకి, తన పదవికి రాజీనామా చేసే యోచనలో ఉన్నట్లు సమాచారం. పార్టీకి రాజీనామా చేసి బీజేపీలోకి వెళ్లేందుకు ఆయన సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. కొద్ది రోజుల క్రితం బీజేపీ అగ్ర నేతలు ఆయనను కలిసినట్లు సమాచారం. అయితే రమేష్ పార్టీ మారుతుం డటంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలో కేసీఆర్ పార్టీకి బిగ్ షాక్ తగిలినట్టే అవుతుం దని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.కొంతకాలంగా తనకు పార్టీలో సరైన ప్రాధాన్యం ఇవ్వడం లేదని అనుచరుల దగ్గర రమేష్ చెప్పి ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలుస్తోం ది. ఆయనతో పాటు అనుచరులు కూడా పార్టీ మారేందుకు సిద్ధమవుతు న్నారు.అయితే ఆరూరి రమేష్‌తో బీఆర్ఎస్ అగ్ర నేతలు బుజ్జగించేందుకు ప్రయ త్నిస్తున్నారు. మొదట ఎమ్మెల్యే కడియం శ్రీహరికి రమేష్‌ను బుజ్జగించే బాధ్యతలను అధిష్ఠానం అప్పగించింది. ఆయనని బుజ్జగిం చేందుకు కడియం అంగీ కరించలేదు. దీంతో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యను బీఆర్ఎస్ అధిష్ఠానం రంగంలోకి దించింది. ఆరూరి రమేష్‌ను పార్టీ మారకుండా బస్వ రాజు బుజ్జగిస్తున్నారు.అయితే రమేష్ పార్టీ మారేందుకే సిద్ధమైనట్లు తెలుస్తోంది. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ నుంచి వరంగల్ ఎంపీ స్థానానికి ఆయన పోటీకి దిగే అవకాశం ఉందని సమాచారం. ఇప్పటికే కాంగ్రెస్‌లో చేరేందుకు 15మంది బీఆర్ఎస్ కార్పొరేటర్లు సిద్ధమైన విషయం తెలిసిందే.అయితే రమేష్ కూడా పార్టీ మారుతుండటంతో వరంగల్ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ కకావికలం అవుతోంది. వలసలు ఇలాగే కొనసాగితే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు గడ్డు పరిస్థితులు ఎదుర్కొనే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు...

ఎంపీ అభ్యర్థి కోసం బీఆర్ఎస్ నేతలకు బిజెపి గాలం.?

టీ మీడియా, మార్చి 3, నల్గొండ: పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి స్థానాన్ని బిజెపి ప్రతిస్తాత్మకంగా తీసుకుంటుంది. నల్లగొండ పార్లమెంట్ స్థానంపై బీజేపీ ఫోకస్ పెట్టిందా..? బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలకు కమలం పార్టీ గాలం వేసిందా..? నల్లగొండ జిల్లాలో బలమైన నేతలను తమవైపు తిప్పుకోవాలని కాషాయదళం ప్రయత్నాలు చేస్తోందా..? బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు కొందరు గులాబీని విడిచి.. కమలం వైపు అడుగులు వేయాలనుకుంటున్నారా..? అందుకోసమే బిజెపి నల్లగొండ స్థానాన్ని పెండింగ్ పెట్టిందా..? వీటన్నింటికీ సమాధానం ఏంటోతెలుసుకుందాం.దేశ వ్యాప్తంగా జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి మూడోసారి గెలిచి, మోదీ ప్రధానమంత్రిగా హ్యాట్రిక్ విజయం సాధించాలని ప్రత్యేక వ్యూహంతో ముందుకు సాగుతోంది. హైదరాబాద్ ఆనుకుని ఉన్న పార్లమెంటు స్థానాలపై బిజెపి స్పెషల్ ఫోకస్ పెట్టింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని రెండు పార్లమెంట్ స్థానాలపై బిజెపి ప్రత్యేక కార్యాచరణ రూపొందించింది. ఇప్పటికే భువనగిరి నుంచి బిజెపి అభ్యర్థిగా మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్?ను ప్రకటించింది. కానీ నల్లగొండలో బలమైన అభ్యర్థి కోసం బిజెపి కసరత్తు చేస్తోంది. ఇందుకోసం బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలకు గాలం వేస్తోంది. ఇటీవల బీజేపీ లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆశావాహుల నుంచి దరఖాస్తులను ఆహ్వానించింది. పెద్ద ఎత్తున నేతలు దరఖాస్తులు చేసుకున్నారు. కానీ అందులో బలమైన నేతలు ఎవరూ లేరని బిజెపి అగ్ర నేతలు భావిస్తున్నారట. ఈక్రమంలో ఇతర పార్టీల నుంచి బలమైన అభ్యర్థులను తమవైపు తిప్పుకోవాలని టి. బీజేపీ పెద్దలు ప్రయత్నాలు చేస్తున్నారు.నల్లగొండ ఎంపీ అభ్యర్థి ఎంపిక విషయంలో తమ ముందు ఉన్న అన్ని అస్త్రాలకు పదును పెడుతుంది. ఇందులో భాగంగా సొంత పార్టీలోని నేతలతోపాటు.. పక్క పార్టీలోని బలమైన నేతల పేర్లను పరిశీలిస్తూ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలైన బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలకు గాలం వేస్తోందని పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. నల్లగొండ పార్లమెంటు పరిధిలో బలమైన బీఆర్ఎస్ నేతలను తమవైపు తిప్పుకోవాలని ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే బీఆర్ఎస్ మాజీలతో బీజేపీ నేతలు చర్చలు జరిగాయంటున్నారు పార్టీ శ్రేణులు. . మరోసారి అధికార పార్టీలో ఉండాలని గట్టిగా భావిస్తున్న మాజీలు.. గులాబీని విడిచి కమలం వైపు అడుగులు వేయాలనుకుంటున్నారన్న టాక్ వినిపిస్తోంది.

ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

టీ మీడియా, మార్చి 3, వనపర్తి బ్యూరో : వనపర్తి జిల్లా కేంద్రంలో మరణించిన కుటుంబానికి మేఘన్న అభయాస్తం సాయం 5000/- రూపాయలు ఆర్థిక సాయం అందజేసిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి. వనపర్తి పట్టణంలోని గాంధీనగర్ కు చెందిన గంధం ఉషన్న నిన్న మరణించడం జరిగింది వార్డుకు చెందిన పిడి జయానందం సూరి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కి సమాచారం ఇవ్వగా మరణించిన కుటుంబానికి 5000/- రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్, వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్, ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ, విశ్వంబాబు, ఈరపోగు శ్రీను, ఆపోగు సూరి, అంజి, తిరుపతయ్య, గంధం కృష్ణయ్య, ఖలీల్, నరసమ్మ, అందరు కలిసి మరణించిన గంధం ఉషన్న మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రభుత్వం తరపునుంచి సహకారం అందిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇవ్వడం జరిగింది.

తెలుగు రాష్ట్రాల్లో పెరిగిన ఎండ తీవ్రత..

టీ మీడియా, మార్చి 3,అమరావతి : తెలుగు రాష్ట్రాల్లో ఎండ తీవ్రత పెరిగింది. మార్చి నెల ప్రారంభంలోనే భానుడు భగభగ మండిపోతున్నాడు. బెజవాడలో ఎండ తీవ్రత పెరిగింది. గతవారం రోజులుగా నిత్యం ఎండ తీవ్రత పెరుగుతూ వస్తోంది. ఐదు రోజుల క్రితం 33.6 డిగ్రీలు ఉన్న ఎండ.. ప్రస్తుతం ప్రతిరోజూ 35 డిగ్రీల కంటే ఎక్కువ ఎండ ఉండటంతో నగర వాసులు ఇబ్బంది పడుతున్నారు.

రానున్న రోజుల్లో మరింత పెరుగుతుందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు.విజయవాడలో నేడు 37 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఇటు తెలంగాణలోనూ అత్యధికంగా సిద్దిపేట, ములుగు, వనపర్తి జిల్లాల్లో 39 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. మరోవైపు రాత్రిపూట ఉష్ణోగ్రతలు కూడా సాధారణం కన్నా ఎక్కువగా నమోదవుతున్నాయి. ఈరోజు నుంచి గురువారం వరకు ఎండల తీవ్రత కొనసాగే సూచనలు ఉన్నాయని వాతావరణ శాఖ సూచించింది. ఈ వేసవిలో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదు కానున్నట్లు నిపుణులు చెబుతున్నారు.

భానుడి దెబ్బకు అనంతపురం జిల్లాలో ఎండలు మండిపోతున్నాయి.రాయలసీమలోనే అత్యధికంగా జిల్లాలో ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ఒక వైపు ఎండలు..మరో వైపు వడగాల్పులతో మధ్యాహ్నం అయిందంటే ప్రజలు బయటకు రాని పరిస్థితి నెలకొంది..మరో ఐదు రోజులు పాటు ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు..ఎండలు ఉపశమనం పొందటానికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలిని ఆరోగ్యశాఖ అధికారులు చెబుతున్నారు. తెలుగు రాష్ట్రాలలో ఎండలు క్రమేపీ ముదురుతున్నాయి. ఏపీలో 38 డిగ్రీల పగటి ఉష్ణోగ్రతల నమోదవ్వగా.. ఉక్కపోత ఎక్కువైంది పగటి, రాత్రి ఉష్ణోగ్రతలు మధ్య తేడా తగ్గిపోవడంతో మార్చి మొదటి వారంలోనే ఇబ్బందికరమైన వాతావరణం కనిపిస్తోంది. వచ్చే మూడు నెలలు ఎండలు మరింత మండిపోవడం ఖాయం అని జనం భయపడుతున్నారు.

టీ-మీడియా ఆన్‌లైన్ సర్వీసెస్
కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ నిబంధనలు ప్రకారం మీడియా (యూట్యూబ్‌లు, వెబ్‌సైట్‌లు, ఈ పేపర్స్ తదితర) గుర్తింపు కోసం చట్టపరమైన ఇబ్బంది లేకుండా అవసరం అయిన సర్టిఫికేట్లు దరఖాస్తులు ప్రాసెసింగ్ చేయబడును.
టీ- మీడియా ఆన్‌లైన్ సర్వీసెస్ : 8500515365

వ్యవసాయకంగా, పారిశ్రాకం గా మధిర అభివృద్ధి

-డిప్యూటీ సియం మల్లు బట్టీ విక్రమార్క

టీ మీడియా, మార్చి 3 మధిర: నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి రహదారుల నిర్మాణం పూర్తి చేసి, వ్యవసాయ ప్రాంతమే కాక, పారిశ్రామిక ప్రాంతంగా తీర్చిదిద్దుటకు చర్యలు చేపడుతున్నట్లు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖామాత్యులు మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఆదివారం ఉపముఖ్యమంత్రి ఎర్రుపాలెం, మధిర మండలాల్లో పర్యటించి, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఎర్రుపాలెం మండలం అయ్యవారిగూడెం గ్రామం వద్ద పిడబ్ల్యూడి రోడ్ నుండి బుచ్చిరెడ్డిపాలెం వరకు రూ. 6.50 కోట్లతో నిర్మించనున్న బిటి రోడ్డు పనులకు శంకుస్థాపన, భీమవరం గ్రామం వద్ద భీమవరం నుండి గోసవీడు వరకు రూ. 15 కోట్ల వ్యయంతో నిర్మించనున్న బిటి రోడ్డు పనులకు శంఖుస్థాపన, భవానిపురం గ్రామం వద్ద భవానిపురం నుండి కాచవరం వరకు రూ. 16 కోట్లతో నిర్మించనున్న బిటి రోడ్డు పనులకు శంకుస్థాపన, మధిర మండలం రొంపిమల్ల వద్ద రొంపిమల్ల నుండి యెండుపల్లి వరకు రూ. 2.80 కోట్ల వ్యయంతో నిర్మించనున్న బి.టి. రోడ్ పనులకు, జాలిముడి గ్రామం వద్ద ఆర్ అండ్ బి రోడ్ నుండి జాలిముడి ప్రాజెక్టు వరకు రూ. 52 లక్షల వ్యయంతో నిర్మించనున్న బి.టి. రోడ్ నిర్మాణ పనులకు శంఖుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మధిర నియోజకవర్గం వ్యవసాయ ఆధారిత ప్రాంతమని, వ్యవసాయమే కాక పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలనే సత్సంకల్పంతో యెండపల్లి గుట్ట ను పారిశ్రామిక వాడగా తీర్చిదిద్దాలనే చర్యలు చేపట్టామన్నారు. గుట్టను సర్వే చేసి, పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించి, యూనిట్ల స్థాపనకు సహాయం అందించనున్నట్లు తెలిపారు. కొద్ది రోజుల్లో పారిశ్రామిక వాడకు భూమి పూజ చేయనున్నట్లు ఆయన అన్నారు. రొంపిమల్ల గ్రామంలో వందశాతం దళితబంధు అమలు చేశారని, మంజూరు పోగా మిగులు మొత్తం జమకు, ఇప్పటికి తీసుకున్న డబ్బుతో చేసిన వ్యాపారం, లాభాలు, లబ్దిదారులు ఏ స్థాయిలో ఉన్నారో పరిశీలించి చర్యలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. జాలిముడి ప్రాజెక్టు ను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయనున్నట్లు ఆయన అన్నారు. రెండు మండలాలకు త్రాగు, సాగునీరు అందిస్తూ నీటి వనరులు ఎక్కువగా వున్న ప్రాంతంలో పర్యాటక అభివృద్ధి తో, ఈ ప్రాంత పేద, మధ్య తరగతి ప్రజలకు ఒక ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించి, వారు సేదదీరే విధంగా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రజలు కోరుకున్న ఇందిరమ్మ రాజ్యం వచ్చినట్లు, ప్రజలకు మంచి పాలన చేసి, పూర్తి స్థాయిలో న్యాయం చేస్తామని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టో లో 6 గ్యారంటీల అమలుకు మాట ఇచ్చినట్లు, ఇచ్చిన మాట ప్రకారం అమలు చేసి తీరుతామన్నారు. ప్రభుత్వం ఏర్పడ్డ 48 గంటల్లోనే రెండు హామీలు అమలు చేశామని, టీఎస్ ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ క్రింద రూ. 10 లక్షల వరకు వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. ఇప్పుడు రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం గృహజ్యోతి అమలుకు స్వీకారం చుట్టామన్నారు. స్వయం సహాయక మహిళా సంఘాలకు గత 10 సంవత్సరాలుగా వడ్డీ లేని రుణాలు లేవని, ప్రభుత్వం ఏర్పడిన డిసంబర్ 7 నుండే వడ్డీ లేని రుణాలు అందజేయుటకు చర్యలు తీసుకుంటామని అన్నారు. వడ్డీ లేని రుణాలతో మహిళలు ఆర్థికంగా నిలద్రొక్కుకుంటారని, దీంతో కుటుంబం, గ్రామం, రాష్ట్రం నిలద్రొక్కుకుంటుందని ఆయన తెలిపారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ను ప్రక్షాళన చేసినట్లు, ఉద్యోగ నియామకాలు పారదర్శకంగా, ఎటువంటి లీకులు లేకుండా కట్టుదిట్టంగా చేపట్టుటకు చర్యలు చేపట్టినట్లు ఆయన అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండున్నర నెలల్లోనే 25 వేల ఉద్యోగ నియామకాలు చేపట్టి, ఉత్తర్వులు, వారి కుటుంబ సభ్యుల సమక్షంలో పండగ వాతావరణంలో అందజేసినట్లు ఆయన అన్నారు. కాంపిటేటివ్ పరీక్షలకు హైదరాబాద్ వెళ్లి, ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా, ప్రతి నియోజకవర్గంలో ఒక అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ను త్వరలో ప్రారంభించనున్నట్లు ఉపముఖ్యమంత్రి అన్నారు. నిష్ణాతులైన అధ్యాపకులచే ఆన్లైన్ ద్వారా తరగతులతో మంచి కోచింగ్ అందిస్తామని ఆయన తెలిపారు. ఇందుకోసం హైదరాబాద్ నగరం నడిబొడ్డున ఉన్న మహాత్మా జ్యోతిబాపూలే ప్రజాభవనంలో స్టూడియో నిర్మించి, టెక్నాలజీ సహాయంతో ఆన్లైన్ తరగతులు ముందస్తుగా షెడ్యూల్ తెలియజేసి చేపడతామన్నారు.

పిల్లల చదువు కోసం ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ను ఏర్పాటుచేస్తామన్నారు. విద్య, వైద్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఆయన తెలిపారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు, ఒకే ప్రాంగణంలో ఒకే కాంపౌండ్ లో ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీ రెసిడెన్షియల్ స్కూళ్ల భవనాలు నిర్మించనున్నట్లు ఆయన అన్నారు. పనులన్నింటికి నిధుల కేటాయింపు ఇప్పటికే చేసినట్లు, ప్రకటించే పథకాల అమలుకు ముందుగానే నిధుల కేటాయింపులు చేస్తున్నట్లు ఆయన అన్నారు. 2018-19 నుండి ప్రభుత్వ ఉద్యోగులకు ఫస్ట్ న జీతాలు లేవని, ప్రభుత్వం మార్చి 1 న సంపూర్ణంగా ఉద్యోగులందరికి ఫస్ట్ నే జీతాలు అందజేసినట్లు తెలిపారు. 3,69,200 మంది రెగ్యులర్, 2,88,000 మంది పెన్షనర్లకు మార్చి 1నే జీతాలు ఇచ్చామన్నారు. రాష్ట్ర ఉద్యోగులను ప్రభుత్వం అర్థం చేసుకుందని, ఉద్యోగులు, ప్రభుత్వం ప్రజల కోసం చేసే కార్యక్రమాలు అలసత్వం లేకుండా అందించాలని, ప్రజలకు జవాబుదారితనంగా పనిచేయాలని ఉపముఖ్యమంత్రి అన్నారు.

ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ విక్రమ్ సింగ్, పంచాయతీ రాజ్ ఎస్ఇ చంద్రమౌళి, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, పీఆర్ ఇ ఇ వెంకట్ రెడ్డి, ఎఫ్డిఓ బాబు, ఎర్రుపాలెం ఎంపిపి మెండెం లలిత, ఎంపిడివో సురేందర్, తహసీల్దార్ ఉష శారదా, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

గన్ మెన్లు, కాన్వాయ్‌ని వదిలేసిన మంత్రి

-పట్టణంలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి సందడి

టీ మీడియా, మార్చి 3, నల్గొండ: ఆయనో రాష్ట్ర మంత్రి. ప్రస్తుత రాజకీయాల్లో ఆ మంత్రి ఏం మాట్లాడినా సెన్సేషనే. నిత్యం హాట్ కామెంట్స్ చేస్తూ రాజకీయాల్లో హల్ చల్ చేస్తుంటారు. ఆయన రూటే సపరేటు. ప్రతిరోజు జనంతో మమేకమయ్యే ఆ మంత్రి తన అంగరక్షకులు, కాన్వాయ్?ని వదిలేసి నల్గొండలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి విస్తృతంగా పర్యటించారు. మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి?తో కలిసి బైక్?పై పట్టణంలో కలియతిరిగారు. పల్సర్ బండెక్కి నగర వీధుల్లో చక్కర్లు కొట్టారు. స్థానికులను పలకరిస్తూ, కార్యకర్తలతో కలసి అలా కాసేపు సరదాగా తిరుగుతూ అందర్నీ ఆశ్చర్యపరిచారు. ఉదయం నల్గొండ క్యాంపు కార్యాలయంలో వివిధ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన ఆర్జీదారులను కలిసిన మంత్రి.. తర్వాత జిల్లా కలెక్టర్, ఇతర అధికారులతో కలిసి పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్నారు.తన గన్ మెన్లు, కాన్వాయ్?ని వదిలేసి కార్యకర్త పల్సర్ బండిని తీసుకొని మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డితో కలిసి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పట్టణంలో సందడి చేశారు. పట్టణంలోని మాన్యం చెల్క, హైదర్ ఖాన్ గూడా, రహమత్ నగర్?లో జీరో విద్యుత్తు బిల్లుల వినియోగదారుల ఇళ్లకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గృహజ్యోతి పథకం గురించి స్వయంగా లబ్ధిదారులకు వివరించారు. మంత్రి రాకతో ఆనందం వ్యక్తం చేసిన లబ్ధిదారులు గత ప్రభుత్వంలో తాము ఎదుర్కొన్న కష్టాలను ఏకరువు పెట్టారు. గృహజ్యోతి ద్వారా ఉచిత విద్యుత్తు, బస్సుల్లో ఉచిత ప్రయాణం, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్ వంటి పథకాలు మహిళల కష్టాలను తీర్చుతున్నాయని స్థానిక మహిళలు తమ ఆనందాన్ని మంత్రితో పంచుకున్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఏంటో ప్రత్యక్షంగా చూస్తున్నామని లబ్ధిదారులు తమ భావనను మంత్రి కోమటిరెడ్డికి తెలియజేశారు.ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ పార్లమెంట్ ఎన్నికల పోస్టర్?ను మంత్రి కోమటిరెడ్డి విడుదల చేశారు. రాబోయే పది రోజుల్లో పేదలకు ఇళ్లు నిర్మించే కార్యక్రమాన్ని చేపడుతున్నామని, కాంగ్రెస్ అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇచ్చిన హామీలన్నింటిని 90 రోజుల్లోనే అమలు చేస్తున్నామని తెలిపారు. నల్గొండలో ఆర్య సమాజ్ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మంత్రిని సమాజ్ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు.

బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థులు ఖరారు

-12న కరీంనగర్‌లో బీఆర్ఎస్ బహిరంగ

టీ మీడియా, మార్చి 3, హైదరాబాద్ : లోక్‌సభ ఎన్నికలపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఫోకస్ పెట్టారు. ఎంపీ అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేస్తున్నారు. దానిలో భాగంగా.. ఇద్దరు ఎంపీ అభ్యర్థులను ఖరారు చేశారు కేసీఆర్. కరీంనగర్ అభ్యర్థిగా బోయినపల్లి వినోద్‌కుమార్, పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిగా కొప్పుల ఈశ్వర్‌ను ఫిక్స్ చేశారు. మార్చి 4న నలుగురు లేదా ఐదుగురు బీఆర్ఎస్ అభ్యర్థుల పేర్లను అధికారికంగా ప్రకటించనున్నారు కేసీఆర్. అసెంబ్లీ ఎన్నికల ఓటమి తర్వాత లోక్‌సభ నియోజకవర్గాల వారీగా సమీక్ష నిర్వహిస్తున్నారు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్.తెలంగాణ భవన్‌లో కరీంనగర్, పెద్దపల్లి నియోజకవర్గాలపై సమీక్ష జరిపారు. రెండు పార్లమెంట్ నియోజకవర్గాలకు చెందిన ముఖ్య నేతలతో కేసీఆర్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా.. కాళేశ్వరం ప్రాజెక్టుపై రేవంత్‌రెడ్డి ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిరసనగా ఈ నెల 12న కరీంనగర్‌లో నిర్వహించనున్న బీఆర్ఎస్ బహిరంగ సభపై చర్చించారు కేసీఆర్. బహిరంగ సభ ఏర్పాట్లు, జనసమీకరణ, సభ విజయవంతంపై బీఆర్ఎస్ నేతలకు దిశానిర్దేశం చేస్తారు.

ధరిణి దరఖాస్తుల పరిష్కారం వేగవంతం

జిల్లా కలెక్టర్ విపి గౌతమ్

టీ మీడియా, మార్చి 3,ఖమ్మం: ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. ఆదివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్, కలెక్టరేట్ పర్యవేక్షకులు, ధరణి పర్యవేక్షకులతో పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై మార్చి 1 నుండి ప్రత్యేక డ్రైవ్ చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలో ప్రత్యేక డ్రైవ్ కు ముందు 10265 ధరణి దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నట్లు ఆయన అన్నారు. ఇప్పటివరకు క్షేత్ర, రికార్డ్స్ నమోదు పరిశీలనల అనంతరం ప్రత్యేక డ్రైవ్ లో 1300 దరఖాస్తులు పరిష్కరించినట్లు ఆయన అన్నారు. వీటిలో 800 దరఖాస్తులను ఆమోదించి, రైతులకు పాస్ బుక్ ల జారీకి సిఫారసు చేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా ఆర్డీవో, కలెక్టరేట్ కార్యాలయాల్లో ఆదివారం కూడా ప్రత్యేక డ్రైవ్ చేపట్టినట్లు, ఆదివారం కలెక్టర్ సుమారు 510 దరఖాస్తులను పరిష్కరించినట్లు ఆయన తెలిపారు. దరఖాస్తుల పరిష్కారానికి పటిష్ట కార్యాచరణ చేస్తున్నట్లు ఆయన అన్నారు. దరఖాస్తుల ప్రకారం రికార్డులు క్షేత్ర స్థాయిలో పరిశీలన చేపడుతున్నట్లు ఆయన అన్నారు. మండలాల్లో అధికారులతో బృందాలు ఏర్పాటుచేసామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆయా మండలాల పరిధిలో ధరణి మాడ్యూల్స్ ప్రకారం చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాల వారిగా వ్యవసాయ విస్తరణ అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఆర్ఐలు, డిటి లతో బృందాలు ఏర్పాటుచేసి, మండల స్థాయిలో తహసీల్దార్లు, డివిజన్ స్థాయిలో ఆర్డీవోలు, జిల్లా స్థాయిలో కలెక్టర్, ఆపైన సిసిఎల్ఏ వరకు ప్రతి దరఖాస్తు నమోదు చేస్తూన్నట్లు ఆయన అన్నారు. రికార్డుల ప్రకారం క్షేత్ర స్థాయిలో పరిశీలనకు గ్రామస్థాయిలో అర్జీదారుల భూముల వరకు బృందాలు వెళుతున్నట్లు ఆయన తెలిపారు. క్షేత్ర స్థాయిలో వాస్తవ పరిస్థితులను నమోదు చేసుకుని, రికార్డులో ఉన్న వాటిని సరిపోల్చుకొని నిర్ణయం తీసుకోనున్నట్లు ఆయన అన్నారు. మండలాల నుండి వచ్చిన దరఖాస్తులు, జిల్లా స్థాయిలో కలెక్టరేట్ లోని పర్యవేక్షకులచే పరిశీలన చేయించనున్నట్లు ఆయన తెలిపారు. ఒక్కో పర్యవేక్షకునికి 5 మండలాల చొప్పున బాధ్యతలు అప్పగించినట్లు ఆయన అన్నారు. తహసీల్దార్ల నుండి ఆర్డీవో, అదనపు కలెక్టర్ ల ద్వారా కలెక్టర్ కు సమర్పించిన ఫైళ్లు, పర్యవేక్షకులు క్షుణ్ణంగా పరిశీలించి, ఆంగీకారం/తిరస్కరణ విషయమై తగు నివేదికతో కలెక్టర్ కు సమర్పించి, కలెక్టర్ ఆమోదం పిదప ధరణిలో అప్లోడ్ చేస్తారని కలెక్టర్ అన్నారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, కలెక్టరేట్ ఏవో అరుణ, పర్యవేక్షకులు మదన్ గోపాల్, మీనన్, సత్యనారాయణ, రాంబాబు, ఓఎస్డీ నాగేశ్వరరావు, ధరణి కోఆర్డినేటర్ శ్రీనివాస్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఐఐఎహెటి నై పుణ్యం పెరుగుతుంది

-పద్మ శాలి సంఘ రాష్ట్ర అధ్యక్షులు కమర్తపు మురళి

టీ మీడియా, మార్చి 3,ఖమ్మం : తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం జాతీయ చేనేత సాంకేతిక సంస్థ ఐఐఎహెటి మంజూరు చేసినందుకు తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కమర్తపు మురళి హర్షం వ్యక్తం చేశారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ మంజూరుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి , టెక్స్టైల్ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావుకు మరియు కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు . ఐఐఎహెటి ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థులకు సాంకేతిక కోర్సులు డిజైనింగ్ మార్కెటింగ్ మరియు బిజినెస్ నైపుణ్యం మెరుగుపరచుకోవడానికి ఉపయోగపడుతుందని తెలిపారు . ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి చిలకమర్రి శ్రీనివాస్ బాబు , ఖమ్మం అసెంబ్లీ నియోజ